శిక్షణాశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

చిక్కడపల్లి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఉచిత శిక్షణాశిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని, ఆర్థిక పురోగతి సాధించాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి బాపూనగర్ మహిళాభవన్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్, సీవీచారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మహిళలకు ఉచిత కుట్టు, మగ్గంవర్క్ శిక్షణ ఇప్పించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను కార్పొరేటర్ మంగళవారం అందజేశారు. ఇప్పటివరకు నాలుగు బ్యాచ్‌లు పూర్తిచేసుకున్న మహిళలకు లయన్స్‌క్లబ్ ప్రతినిధి కల్లూరి శ్రీనివాస్ పీకో మిషన్‌లను పంపిణీ చేశారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, నేతలు దామోదర్, శ్రీకాంత్, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమోహన్, సుమన్, కోశాధికారి విజయేందర్‌రెడ్డి, ప్రాజెక్ట్ చైర్మన్ గణేష్, సభ్యులు కమలాకర్, ప్రతాప్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే



యాదమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపాల్

చిక్కడపల్లి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గాంధీనగర్ డివిజన్ అరుంధతీనగర్ బస్తీవాసి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు బాకూరు అబ్రహం సతీమణి బి.యాదమ్మ అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ పార్టీ సీనియర్ నేత నరేష్ యాదమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. యాదమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు పి.రాజ్‌కుమార్, పాశం రవి, హనుమంతు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే డ్రంకెన్ డ్రైవ్



డ్రంకెన్ డ్రైవ్‌లో పాల్గొన్న ట్రాఫిక్ డీసీపీ సుంకర శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ రాములు, ఏసీపీ శ్రీనివాస్ తదితరులు

అంబర్‌పేట, జూలై 22 (ఆంధ్రజ్యోతి) : రోడ్లపై వాహనాల ప్రమాదాల నివారణ కోసమే డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ డీసీపీ సుంకర శ్రీనివాస్ తెలిపారు. అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలో మంగళవారం ఉదయం నిర్వహించినడ్రంకెన్ డ్రైవ్‌లో ఆయన మాట్లాడారు. ప్రమాదాలు రాత్రి వేళల్లోనే కాకుండా ఏ సమయంలోనైనా జరిగే అవకాశం ఉన్నందున డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు మద్యం తాగకుండా వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాములు, ఏసీపీ శ్రీనివాస్, కాచిగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం : కార్పొరేటర్



బాపూనగర్‌లో డ్రైనేజీ శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

అంబర్‌పేట, జూలై 22 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట డివిజన్ బాపూనగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బాపూనగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లడంపై స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన జలమండలి సిబ్బందిని పిలిపించి శుభ్రం చేయించారు. బాపూనగర్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు దయాకర్‌యాదవ్, చిన్ని, పుష్పమ్మ, దేవత తదితరులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్ కాలనీలో పవర్ బోర్‌కు మరమ్మతులు

అంబర్‌పేట, జూలై 22 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట డివిజన్ ఎంసీహెచ్ కాలనీలో కొద్ది కాలంగా నిరుపయోగంగా ఉన్న పవర్‌బోర్‌కు మరమ్మతులు నిర్వహించారు. స్థానికులు ఈ విషయంపై డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు దాసోజు నాగభూషణంచారి దృష్టికి తీసుకురాగా ఆయన జలమండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పవర్‌బోర్‌కు మరమ్మతులు చేయించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మోహన్

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

రాంనగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పోరాటం చేస్తామని తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పేర్కొన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ అందించిన బోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబునాయక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ఎక్కడ అన్యా యం జరిగిన బాధితులకు కమిషన్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బక్క దానయ్య ఏకగ్రీవంగా, సంఘం గౌరవాధ్యక్షుడిగా మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయకార్యదర్శి పి.శంకర్, నాయకులు రామస్వామి, రౌతు రమేష్, మాతంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, జూలై 22 (ఆంధ్రజ్యోతి): పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌పల్లికి చెందిన సయ్యద్ సాబేర్‌అలీ(23) ఫంక్షన్ హాల్స్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం 6 గంటలకు శంషాబాద్ రైల్వే స్టేషన్ వద్ద పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

హోమ్‌కు ముగ్గురు మైనర్లు..

ముగ్గురు బాలలను కంపెనీలో పనికోసం ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి తీసుకురాగా, వారిని అదుపులోకి తీసుకున్నట్లు కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపారు. యూపీకి చెందిన బలరామ్(33) మంగళవారం ముగ్గురు బాలలను కాచిగూడ రైల్వేస్టేషన్‌కు తీసుకువచ్చాడు. వారిని అదుపులోకి తీసుకుని ముగ్గురు బాలలను ఆశ్రిత బాలుర హోమ్ సికింద్రాబాద్‌కు తరలించనట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన ఫలహారం బండ్ల ఊరేగింపు



చప్పల్‌బజార్ ఫలహారం బండి ఊరేగింపులో మాజీ ఎంపీ వి.హనుమంతరావు



పార్శిగుట్టలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ ముదిరాజ్ నిర్వహించిన ఫలహారబండి ఊరేగింపులో అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ తదితరులు

బర్కత్‌పుర, జూలై 22 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్ చప్పల్ బజార్‌లో యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపు వైభవంగా ముగిసింది. కళాకారుల నృత్యాలతో ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టీపీసీసీ మాజీ ప్రధానకార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు. ఫలహారం బండిని గొర్రెపోతే లాగుతుండగా కార్యక్రమం నిర్వహించారు. యంగ్‌మెన్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు లడ్డుయాదవ్, సందీప్‌యాదవ్, బి.వేణు, శ్రావణ్‌యాదవ్, సి.వినోద్‌యాదవ్, గోకుల్ యాదవ్, బబ్లూయాదవ్ బీజేపీ యువమోర్చా నగర అధ్యక్షుడు వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.



అమ్మవారి ఫలహార బండి ఊరేగింపులో అందరినీ ఆకట్టుకున్న జానపద మహిళల డప్పుల దరువులు

ముషీరాబాద్‌లో అర్ధరాత్రి వరకు పోతరాజుల విన్యాసాలు..

ముషీరాబాద్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు, కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అర్ధరాత్రి వరకు రోడ్లపై ఊరేగింపుగా వెళ్లిన ఫలహారబండ్ల ప్రదర్శనను చూసేందుకు భక్తులు తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. ఎక్కడ చూసినా డప్పుల దరువులు, కళాకారుల ప్రదర్శనలు, పోతరాజుల విన్యాసాలు, రంగురంగుల విద్యుత్‌కాంతుల మధ్య కొనసాగిన ఊరేగింపులు అందరినీ ఆకట్టుకున్నాయి. పార్శిగుట్టలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తలారి శ్రీకాంత్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండ్ల ఊరేగింపునకు ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ మంత్రి టి.పద్మారావు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజాగౌడ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ భరత్‌నగర్ నుంచి నిర్వహించిన ఫలహార బండ్ల ఊరేగింపు, ముషీరాబాద్ మహాకాళి దేవాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెనిగె శ్రీనివాస్ యాదవ్, పట్నం నాగభూషణం గౌడ్, ముషీరాబాద్, భోలక్‌పూర్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, వై శ్రీనివాస్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, టి.సోమన్, సత్యనారాయణ బాబు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలో..

ముషీరాబాద్ నియోజకవర్గంలో జరిగిన అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులతో తీన్మార్ స్టెప్పులు వేశారు. ఈ సందర్భంగా నాగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు బాగాకురవాలని, రైతులందరూ ఆనందంగా ఉన్నారని పూజలు చేశామని పేర్కొన్నారు.

- రాంనగర్, ఆంధ్రజ్యోతి



నాగమయ్యకుంటలో

అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంటలో జరిగిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బస్తీ కమిటీ అధ్యక్షుడు సాయిలు తదితరులు

- రాంనగర్, ఆంధ్రజ్యోతి.



కాచిగూడ డివిజన్ ఇందిరానగర్‌లోని నల్లపోచమ్మ ఆలయం వద్ద బోనాల వేడుకల ముగింపు సందర్భంగా యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి. బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు మల్లేషయాదవ్, సురేష్‌యాదవ్ రవియాదవ్, శ్రావణ్, టింకు, రాజు. సాయి, శ్రీశైలం, భీమ్‌రాజ్, ఆర్. సంతోష్; మల్లికార్జున్, జె.వెంకటేష్ పాల్గొన్నారు.

- (బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి)



ముషీరాబాద్‌లో కాంగ్రెస్ నాయకుడు తేజాగౌడ్ నిర్వహించిన ఫలహారబండి ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్ తదితరులు



దేవిప్రసాద్‌బాగ్‌లో తొట్టెలు..

కవాడిగూడలోని దేవిప్రసాద్‌బాగ్‌లో బీఆర్ఎస్ నగర నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ బస్తీవాసులు తదితరులు.

- కవాడిగూడ, ఆంధ్రజ్యోతి.

లైబ్రరీలో వైభవంగా బోనాల వేడుకలు

చిక్కడపల్లి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలో మంగళవారం బోనాల వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో లైబ్రరీ ఉద్యోగులు, లైబ్రరీ ఆవరణలో పోటీపరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ అంజన్ కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గ్రంథాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హరిశంకర్ తదితరులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. లైబ్రరీ కార్యదర్శి పొట్లూరు పద్మజ తదితర మహిళా ఉద్యోగులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, అవినాష్‌రావు, వెంకటేష్‌యాదవ్, రామ్మోహన్, మహేందర్, కృష్ణారెడ్డి, వరప్రసాద్, మహేష్, యాదమ్మ, చంద్రకళ, ప్రతిభారెడ్డి, శుక్లాదేవి, జంగారెడ్డి, హరిబాబు, శ్రీనివాస్, జానకిరామ్, సూర్యప్రకాష్, ముత్యం, శ్రీకాంత్, రామానుజరెడ్డి, బాలాజీ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, బుచ్చయ్య, శివయ్య, సుజాత, లలిత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి సమర్పించేందుకు బోనాలతో వస్తున్న లైబ్రరీ కార్యదర్శి పద్మజ, ఉద్యోగులు



ఘనంగా ఎల్లమ్మ కల్యాణోత్సవం

బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఛేనెంబర్ చౌరస్తాలోని తన నివాసంలో శ్రీఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు.

- రాంనగర్, ఆంధ్రజ్యోతి

పోచమ్మ ఆలయాల వద్ద అన్నదానం

చిక్కడపల్లి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లోని టీఆర్‌టీ క్వార్టర్స్‌లోని వరాలపోచమ్మ తల్లి దేవాలయం, సిద్ధంశెట్టి అపార్ట్‌మెంట్స్‌లోని బంగారు పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, బీజేపీ ఓబీసీమోర్చా జాతీయకార్యవర్గ సభ్యులు పూస రాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, రత్న సాయిచంద్, శ్రీకాంత్, దామోదర్, సత్తిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కెప్టెన్ శ్రీనివాస్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

కవాడిగూడ, జూలై 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ 108 ఈఎంఆర్ఐ హైదరాబాద్ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ బి.సుధాకర్, విజయ్‌కుమార్ మంగళవారం ఆర్టీసీక్రాస్ రోడ్స్, ఇందిరాపార్కు వద్ద 108 అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అంబులెన్స్‌లో ఉన్న అన్ని ఎమర్జెన్సీ పరికరాలు, రికార్డులను వారు పరిశీలించారు. మరిన్ని మెరుగైన సేవలు అందించాలని వారు సిబ్బందికి సూచించారు. 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ నర్సిరెడ్డి, పైలెట్ శంకరాచారి అంబులెన్స్‌లో ఉన్న పరికరాల పనితీరును వారికి వివరించారు.

'కల్తీ పేరుతో కల్లు నిషేధానికి కుట్రలు'

రాంనగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): కల్తీ పేరిట ఔషధగుణాలు కలిగిన కల్లును నిషేధించేందుకు కుట్రలు జరుగుతున్నాయని కల్లుగీత పరిశ్రమల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కామారెడ్డి హన్మండ్లుగౌడ్ పేర్కొన్నారు. లిక్కర్ మాఫీయాకు తలొగ్గి గీతన్నల వృత్తి గౌరవాన్ని దెబ్బతీయొద్దన్నారు. మంగళవారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో కామారెడ్డి హన్మండ్లుగౌడ్‌తోపాటు యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగాల గోవర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పులి లక్ష్మీపతిగౌడ్, కార్యదర్శి టి.భిక్షపతిగౌడ్ తదితరులు మాట్లాడారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కల్తీ నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణాలను ఔటర్ రింగ్ రోడ్డుకు తరలిస్తే వేలాది మంది కల్లుగీత కార్మికులు, సొసైటీల్లోని కల్లు డిపో వర్కర్లు, పారిశ్రామికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కల్లుగీత పెంపకానికి చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదన్నారు.

భోలక్‌పూర్‌లో అధ్వాన రోడ్లను ఆధునికీకరించాలి



డీఈకి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్, భక్తి వికాస్ మంచ్ నాయకులు

ముషీరాబాద్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్‌లోని మండి గల్లీ వీధి, సందాని వీధి, సుప్రీం హోటల్ వీధిలో రోడ్లు అధ్వానంగా మారడం వల్ల ప్రజలు ప్రమాదాలకు లోనవుతున్నారని ఈ ప్రాంతాల్లో రోడ్లను వెంటనే ఆధునికీకరించాలని బీఆర్ఎస్ నాయకులు, బస్తీ వికాస్ మంచ్ ఎన్‌జీవో సంస్థ డిమాండ్ చేసింది. మంగళవారం జీహెచ్ఎంసీ డీఈ సన్నీని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్లక్ హుస్సేన్, బస్తీవికాస్ మంచ్ ఎన్‌జీవో సంస్థ ప్రతినిధి మున్వర్ చాంద్ మాట్లాడుతూ... డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తిచేసి అలాగే వదిలివేయడం వల్లరోడ్లన్నీ గుంతలమయంగా మారాయని తెలిపారు. అధ్వానపు రోడ్ల వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గోపాల్ స్థానిక ప్రాంతాల్లో పర్యటించి అధికారులను ఆదేశించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఈఈ ని సైతం కలిసి విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రోడ్లను ఆధునికీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అతిక్‌ఉర్ రహమాన్, మహమూద్‌హుస్సేన్, ముక్రమ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన లలిత సంగీత విభావరి

చిక్కడపల్లి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): సుదర్శన భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా త్యాగరాయ గానసభలో మంగళవారం రాత్రి నిర్వహించిన లలిత సంగీత విభావరి అలరించింది. విభావరిలో గాయనీమణులు ఎంపిక చేసుకున్న గీతాలను మధురంగా ఆలపించారు.

పట్టుదలతో శ్రమిస్తే రాణిస్తారు



శ్రీనివాస్ రెడ్డిని సత్కరిస్తున్న పీఈటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): పట్టుదల, క్రమశిక్షణతో శ్రమిస్తే క్రీడా రంగంలో రాణించవచ్చునని భారత జట్టు కబడ్డీ కోచ్ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని గుర్తించి వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులది కీలకమైన పాత్ర అన్నారు.

In the court of the II Additional Family Court Judge, Hyderabad INTEGRATED FAMILY COURTS COMPLEX AT: Hyderabad

F.C.O.P.NO.1682 OF 2023

BETWEEN:

ShaliniKocherla

Petitioner

AND

A.D.Caleb

RESPONDENT

To
A.D.Caleb S/o A.I.Devadhanam,
Aged About 50 yrs Occ: NIL
R/o 1-9-221/1, near Baptist church,
Musheerabad, Hyderabad - 500020

Please take notice that the above petitioner has filed the above F.C.O.P.NO. 1682 OF 2023 on the file of II Additional Family Court Judge, INTEGRATED FAMILY COURTS COMPLEX AT: Hyderabad for Divorce against you u/s 10(IX) & (X) OF THE DIVORCE ACT, 1869. That the above said case is posted for your appearance on 01.08.2025 at 10.30 A.M. you are directed to appear before the Hon'ble court either in person or through advocate on the above said date. In case of failure to appear on the said date the case will be heard and decided ex-parte as per law. (By order of court)

P.RAVI KIRAN ADVOCATE
1-7-170/1
KAMALANAGAR, ECIL POST,
HYDERABAD-500062
CELL NO.9848670685
COUNSEL FOR PETITIONER

ఆధార్ కార్డు మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ కార్డు మేళాను ప్రారంభించిన పోస్టల్ సూపరింటెండెంట్ హేమావతి

బర్కత్‌పుర, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డు మేళాను జూనియర్ కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ డిపార్ట్‌మెంట్ సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ జి.హేమావతి పిలుపునిచ్చారు. మంగళవారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ కార్డు మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరిదిద్దుకోవడానికి ఈ మేళా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి, సీనియర్ అధ్యాపకులు వి.ప్రసాదరావు, గీతాబాయి, శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.